# మాదాపూర్ శిల్పారామములో సాంస్కృతిక కార్యక్రమాలు



జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
సోమవారం 6, ఏప్రిల్ 2026 www.prajajyothinews.com పేజీలు :10



# బాబూ జగ్జీవన్ రామ్ మార్గంలో నడుద్దాం

## - స్పీకర్ ప్రసాద్ కుమార్ పిలుపు

వికారాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 5( ప్రజా జ్యోతి):మహానేత బాబు జగ్జీవన్ రామ్ చూపిన సమానత్వం, సామాజిక న్యాయం మార్గంలో అందరూ నడవాలని శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పిలుపునిచ్చారు. వికారాబాద్‌లో జరిగిన బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి ఉత్సవాల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన, స్వాతంత్ర్య సమరంలో నూ, దేశ నిర్మాణంలోనూ బాబూజీ చేసిన సేవలను కొనియాడారు. జగ్జీవన్ రామ్ స్వాతంత్ర్య ఉద్యమంలో చురుకుగా పాల్గొని, అట్టడుగు వర్గాల అభ్యున్నతికి కృషి చేశారని, రాజ్యాంగ రూపకల్పనలో డా. అంబేద్కర్‌తో కలిసి పనిచేశారని తెలిపారు. 1971 యుద్ధం, హరిత విప్లవం వంటి కీలక సందర్భాల

# అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం పోరాడిన మహోన్నత వ్యక్తి బాబు జగ్జీవన్ రామ్ : బిఆర్ఎస్ ఎల్పివిప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్



# గోల్కొండ ఖిల్లా ఏరియా ప్రాంతంలో గంజాయి పట్టివేత

## - 38 గంజాయి పాకట్ల స్వాధీనం

## - 2.03 కేజీల గంజాయి స్వాధీనం



శేరిలింగంపల్లి, ఏప్రిల్ 05 (ప్రజాజ్యోతి): హైదరాబాద్ కు చెందిన మహమ్మద్ అహ్మద్, మహమ్మద్ నజీర్ అనే వాళ్లు మహారాష్ట్రలో చదువుకుంటున్నారు.వారు అక్కడి నుంచి పంపించిన గంజాయిని సాంఖ్య వ్యక్తులకు అమ్మకాల అమ్మకాల కోసం పంపిస్తూ ఉన్నారని ఎస్ టి ఎఫ్ ఏ టీం లీడర్ అంజిరెడ్డి తెలిపారు.ఈ సమాచారం అందుకున్న ఎస్టిఎఫ్ సిబ్బంది గోల్కొండ ప్రాంతంలో గంజాయి అమ్మకాలు జరుపుతుండగా కొందరిని పట్టుకున్నారు.వారి నుంచి 308 గంజాయి పాకెట్లను స్వాధీనం చేసుకున్నారు.పట్టుకున్న గంజాయి పాకెట్లను తూకం వేయగా 2.03 కేజీల గంజాయిగా ఉన్నట్లు గుర్తించారు



# 2,813 మందితో మానవ ఇన్ఫినిటీ చిహ్నం ఆవిష్కరణ

## - ఆటిజం పట్ల అవగాహన కల్పించేందుకు ప్రయత్నం

## - ఇండియా మరియు ఆసియా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో చోటు

సోమాజిగూడ,ఏప్రిల్5(ప్రజాజ్యోతి) : సమ్మిళిత సమాజం పట్ల తమకున్న నిబద్ధతను చాటుతూ 2813 మందికి పైగా వ్యక్తులు ఏకమై మానవ ఇన్ఫినిటీ చిహ్నాన్ని విజయవంతంగా ప్రదర్శించారని నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ న్యూరోడైవర్సిటీకి ప్రపంచవ్యాప్త గుర్తు అయిన ఈ చిహ్నాన్ని మార్గం - రెజోనేటింగ్ రెసిలియన్స్ సంస్థ, విక్కీ హోలిస్టిక్ చైల్డ్ డెవలప్‌మెంట్ కౌన్సిల్ మరియు గూగుల్ డెవలపర్ గ్రూప్ హైదరాబాద్ భాగస్వామ్యంతో నిర్వహించిన ఇన్ఫినిటీ - హ్యూమన్ ఎడిషన్ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేశారన్నారు. ఈ భారీ ప్రదర్శన ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ మరియు ఆసియా బుక్ ఆఫ్ రికార్డ్స్ గుర్తింపు పొంది ఒక కీలక మైలురాయిని అధిగమించిందన్నారు. న్యూరోడైవర్స్ వ్యక్తుల పట్ల అవగాహన, అంగీకారం మరియు సమ్మిళితత్వాన్ని పెంపొందించే దిశగా సాగుతున్న సామూహిక ప్రయత్నాల్లో ఇది ఒక గొప్ప ఘట్టంగా నిలిచిందన్నారు.

# తెలంగాణ దళిత సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా డా. బాబూ జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

### - దళితుల హక్కుల సాధన కోసం ఆయన చేసిన సేవలు చిరస్మరణీయం
### - కూకట్ పల్లి ఎమ్మెల్యే మాదాపురం కృష్ణారావు



**బాలానగర్,ఏప్రిల్ 5,( ప్రజా జ్యోతి):** తెలంగాణ దళిత సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో డా. బాబూ జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. బాలానగర్ నర్సాపూర్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డా. బాబూ జగ్జీవన్ రామ్ కాంస్య విగ్రహానికి కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ముఖ్య అతిథిగా విచ్చేసి బాలానగర్ మాజీ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డితో కలిసి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతికి జీవితాంతం కృషి చేసిన మహానుభావుడు డా. బాబూ జగ్జీవన్ రామ్ అని కొనియాడారు. సామాజిక సమానత్వం, దళితుల హక్కుల సాధన కోసం ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ దళిత సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి చింతా నర్సింగ్ రావు, కోశాధికారి సుంకే దీప్తి, సలహాదారులు మల్లిగారి లక్ష్మీనారాయణ, జేరిపోతుల రవీందర్ రావు, అశోక్ చిత్తారి, ఉపాధ్యక్షుడు మోతె బాలరాజు, మహంకాళి సూర్యనారాయణ, ఎడ్ల ప్రభాకర్, కనకం రవి, అమర్ నాథ్, హెచ్ఎఎల్ అశోక్, అదిముల్ల రాము, రమేష్, సత్యనారాయణ, మధు, బాబా అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ సమస్య పరిష్కరించిన మాజీ కార్పొరేటర్ ముద్దం కు కృతజ్ఞతలు

### - నాగిరెడ్డి కాలనీలో విద్యుత్ సమస్య పరిష్కారం



**బోయిన్ పల్లి,ఏప్రిల్ 05.(ప్రజా జ్యోతి):** ఓల్డ్ బోయిన్ పల్లి 262వ డివిజన్ పరిధిలోని నాగిరెడ్డి కాలనీలో విద్యుత్ వైర్ల సమస్యను పరిష్కరించిన సందర్భంగా కాలనీవాసులు మాజీ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ ను మర్యాదపూర్వకంగా ఆహ్వానించి సన్మానించారు. కొన్ని రోజుల క్రితం కాలనీలో ఎలక్ట్రిక్ వైర్ల సమస్య ఉందని స్థానికులు మాజీ కార్పొరేటర్‌కు తెలియజేయగా ఆయన వెంటనే స్పందించి సంబంధిత అధికారులతో మాట్లాడి కాలనీలో ఎలక్ట్రికల్ బంచ్ కేబుల్ వేయించేలా చర్యలు తీసుకున్నారు. దీంతో సమస్య పరిష్కారమవడంతో కాలనీవాసులు ఆనందం వ్యక్తం చేస్తూ ముద్దం నరసింహ యాదవ్‌ను శాలువాతో సన్మానించి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు సత్తిరెడ్డి, వి. శర్మ, హరీష్, దినేష్, అన్సారి, విక్కీ, పద్మ పాల్గొన్నారు. అలాగే బి ఆర్ ఎస్ నాయకులు మైపాల్ రెడ్డి కూడా హాజరయ్యారు.



# గాయత్రీ నగర్‌లో మజ్జిగ పంపిణీ కార్యక్రమం

### - మజ్జిగ పంపిణీ చేసిన ముమ్మారెడ్డి ప్రేమ కుమార్



**కూకట్ పల్లి, ఏప్రిల్ 05 (ప్రజా జ్యోతి) :** కూకట్‌పల్లి నియోజకవర్గంలోని గాయత్రీ నగర్ డివిజన్, వివేకానంద కాలనీలో ఆదివారం ప్రజలకు ఉపశమనం కలిగించే విధంగా మజ్జిగ పంపిణీ కార్యక్రమం ఉత్సాహంగా జరిగింది. ఈ కార్యక్రమాన్ని జనసేన నాయకులు పవన్ నాయుడు, ప్రభాకర్ సౌజన్యంతో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సైబరాబాద్ మున్సిపల్ జనసేన పార్టీ కోఆర్డినేటర్ ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ విచ్చేసి మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమం ప్రారంభమైన వెంటనే ప్రజలకు మజ్జిగ పంపిణీ చేశారు. అనంతరం నిర్వాహకులు ప్రేమ కుమార్ ను శాలువాతో సత్కరించి తమ గౌరవాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు జల్లా రవి, తుంగల రామారావు, సూర్యనారాయణ, అడ్డాల వీరబాబు, ప్రసాద్, రామ్, గౌతమ్ తో పాటు వీర మహిళలు లక్ష్మి, వరమ్మ, కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. వేడికాలంలో ప్రజలకు చల్లని ఉపశమనం అందించే ఈ విధమైన సేవా కార్యక్రమాలు అందరి ప్రశంసలు అందుకుంటున్నాయి.

# కడియాల పోచయ్య జ్ఞాపకార్థం ఉచిత వైద్య శిబిరం

### - ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**ఉప్పల్ ఏప్రిల్ 5 ప్రజా జ్యోతి** పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కృషి చేస్తున్నామని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. చర్లపల్లి డివిజన్ పరిధిలోని పెద్ద చెర్లపల్లి బస్ స్టాప్ లో నాయకుడు కడియాల పోచయ్య జ్ఞాపకార్థం అపోలో వైద్యశాల సహకారంతో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని మాజీ కార్పొరేటర్లు కొత్త రామారావు, టిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డిలతో కలిసి ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజల ఆరోగ్య పరిరక్షణకు నియోజకవర్గ పరిధిలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఏర్పాటు చేయడంతో పాటు బస్తీ దావఖానాలు ఏర్పాటు చేసి సౌకర్యాలు కల్పించామని ఆయన తెలిపారు. గతంలో చల్లపల్లి అభివృద్ధి కోసం కడియాల పోచయ్య చేసిన సేవలను ప్రతి ఒక్కరు గుర్తు చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా ఉచిత వైద్య శిబిరంలో హాజరైన 500 మందికి పైగా వైద్యులకు ఉచిత పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు నేమూరీ మహేష్ గౌడ్, తాటి శ్రీనివాస్, నాయకులు గిరిబాబు, బూడిద శ్రావణ్ కుమార్ దప్పు యాదయ్య నాగిళ్ల బాల్రెడ్డి బాబు భరత రాజ్, అనిల్ కుమార్, గడ్డం యాదగిరి, రెడ్డి నాయక్, శ్రావణ్ కుమార్, లోకనాథ్, విజయ్ రాజ్, గణేష్, ధీరజ్ బాలాజీ, అఖిల్, శివంలతో పాటు అధిక సంఖ్యలో స్థానికులు పాల్గొన్నారు.




# మాదాపూర్ శిల్పారామములో సాంస్కృతిక కార్యక్రమాలు





**శేరిలింగంపల్లి, ఏప్రిల్ 05 (ప్రజాజ్యోతి):** మాదాపూర్ శిల్పారామం లో సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా సాత్విక స్కూల్ అఫ్ భరతనాట్యం,కర్నాటిక్ మ్యూజిక్ స్కూల్ గురువులు డైరెక్టర్ కమలా నేమాని డైరెక్టర్ భరతనాట్య గురువులు డాక్టర్ సత్య నేమాని శిష్య బృందం భరతనాట్య ప్రదర్శనలు ఎంతగానో అలరించాయి. పుష్పాంజలి,గణపతే గణపతే, శ్యామలే మీనాక్షి,గణేశా కౌతం,ముద్దుగారే యశోద,వందే మాతరం,రారవేను, అచ్యుతం కేశవం, మారుతీ భజన,గరుడ గమన అంశాలను కళాకారులూ యాషిత, శ్రావణి, శ్రీచరణ,సాయి సూర్య మేధా,పూర్వి, జీవిక,మోక్షిత,అంజలి, అంవేదిత మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు. ప్రముఖ నాట్య గురువులు డాక్టర్ స్మిత మాధవ్, సైంటిఫిక్ ఆఫీసర్ విజయ్ కుమార్ ముఖ్య అతిధులుగా విచ్చేసి కళాకారులను అభినందించారు.

# మల్లాపూర్ అరుంధతి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో డాక్టర్ బాబు జగ్జీవన్ రావ్ 119 జయంతి వేడుకలు

### - ముఖ్యఅతిథిగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**ఉప్పల్ ఏప్రిల్ 5 ప్రజా జ్యోతి** మల్లాపూర్ అరుంధతి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో డా. బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి వేడుకల సందర్భంగా మల్లాపూర్ ఎలిఫెంట్ సర్కిల్ వద్ద ఉన్న ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి భారతరత్న డా. బాబు జగ్జీవన్ రామ్ సామాజిక న్యాయం అణగారిన వర్గాల ఉద్ధరణ కోసం జీవితాంతం పోరాడిన మహానాయకుడు. ఆయన ఆశయాలు, సేవలు ఎప్పటికీ మరువలేనివని ఈ సందర్భంగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి గుర్తుచేశారు ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి మాజీ కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి అరుంధతి సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఏడేళ్ల గణేష్, లక్ష్మీపతి, వెంకట్ ప్రసాద్, వినయ్, మరియు కమిటీ సభ్యులతో పాటు స్థానిక నాయకులు పాల్గొని ఘనంగా నివాళులు అర్పించారు.

# శాంతి వెల్లే కాలనీలో 60 లక్షలతో సీసీ రోడ్డు పనులు ప్రారంభం

### - ముఖ్యఅతిథిగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**ఉప్పల్ ఏప్రిల్ 5 ప్రజా జ్యోతి** కాప్రా డివిజన్ పరిధిలోని శాంతి విల్లే కాలనీలో రూ. 60 లక్షల వ్యయంతో నిర్మించిన సీసీ రోడ్ల పనుల ప్రారంభ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బండారి లక్ష్మారెడ్డి సీసీ రోడ్ల పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాలనీల అభివృద్ధి తమ ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యమని తెలిపారు ప్రజలకు మెరుగైన రహదారి సౌకర్యాలు కల్పించడం ద్వారా రవాణా సమస్యలు తగ్గి, జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని చెప్పారు. శాంతి విల్లే కాలనీలో సీసీ రోడ్ల నిర్మాణంతో స్థానిక ప్రజలకు ఎంతో ఉపయోగం చేకూరుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు బైరీ నవీన్ గౌడ్ కాలనీ వాసులు బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రామకృష్ణ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా జనంపల్లి పురేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు

### - కేక్ కట్ చేయించి ఘనంగా సన్మానం చేసిన యూత్ కమిటీ సభ్యులు



**కూకట్ పల్లి, ఏప్రిల్ 05 (ప్రజా జ్యోతి) :** రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జనంపల్లి పురేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు రామకృష్ణ గణేష్ ఉత్సవ యూత్ కమిటీ సభ్యులు, యూత్ అధ్యక్షులు భార్గవ్ కార్యదర్శి, నందు ట్రెజరర్, అశ్విత్ ఆధ్వర్యంలో సుమారు 50 మంది యూత్ కమిటీ సభ్యులు ఆయనకి ఘనంగా సన్మానం చేసి కేక్ కటింగ్ చేసి స్వీట్లు తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సత్యనారాయణ గణేష్ తాండవ కృష్ణ, శ్రీధర్, సుధాకర్, సంజీవరెడ్డి, ప్రసాద్, జి నర్సింగరావు, వెంకటేశ్వరరావు, జలంధర్ రెడ్డి, ఈ రాజేందర్, కాశీనాథ్, యాదవ్, సి కె రెడ్డి, అరవింద్ రావు, కమిటీ సభ్యులు, యూత్ కమిటీ సభ్యులు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని శాలువలతో సన్మానం చేసి కేకులు కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నర్సింగరావు, ప్రసాద్, శ్రీధర్ రావు, గణేష్ ఆధ్వర్యంలో భోజనం ఏర్పాట్లు ఘనంగా చేశారు.

## కిరణ్ కార్ సర్వీస్ సెంటర్ ను ప్రారంభించిన ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు



**కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 5(ప్రజా జ్యోతి )** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ సర్కిల్ మల్లంపేట్ లోని కేవీర్ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన కిరణ్ కార్ సర్వీస్ సెంటర్ ను ప్రారంభించిన మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన సేవలను అందించి వారి నుండి మన్ననలు పొంది వారి వ్యాపారం దినదిన అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు మంత్రి సత్యనారాయణ, సురేష్ రెడ్డి, తాజా మాజీ కౌన్సిలర్లు శంభీపూర్ క్రిష్ణ, అర్కల అనంత స్వామి ముదిరాజ్, జక్కుల శ్రీనివాస్ యాదవ్, విష్ణువర్ధన్ రెడ్డి, టాక్స్ వైస్ చైర్మన్ నల్తూరి కృష్ణ, నాయకులు జలిగం రాకేష్, కుంట్ల నందు, ఈ శ్రీనివాస్, యువ నాయకులు మాదాస్ ఆదిత్య, అనిల్ రెడ్డి, మల్లేష్, నిర్వాహకులు బెజ్గాం శ్రీనివాస్ గుప్తా, మరియు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నేతాజీ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉషోదయ కాలనీలో ఏర్పాటు చేసిన చలివేంద్ర కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది.



**కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 5(ప్రజా జ్యోతి )** ఈ కార్యక్రమానికి మన కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలను హనుమంత్ రెడ్డి , మైసి శ్రీనివాస్ , సంజీవ్ రెడ్డి ముఖ్యంగా పాల్గొనడం జరిగింది. అదేవిధంగా చలివేంద్రం ఏర్పాటు చేసిన నేతాజీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ దేగల సతీష్ బాబు , రంజిత్ , కుంపట్ల శ్రీనివాస్ , సురేంద్రనాథ్ రెడ్డి , నరసింహ రెడ్డి , డేవిడ్ రాజు , రమేష్ , నారాయణ , సత్యనారాయణ , వికాస్ మరియు ఇతర సభ్యులందరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ చలివేంద్ర కార్యక్రమం ఏప్రిల్, మే రెండు నెలల పాటు కొనసాగుతూ, అవసరమైన పేద ప్రజలకు దాహార్తిని తీర్చేందుకు ఏర్పాటు చేయబడింది. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాము.

## ఫతేనగర్‌లో ఘనంగా డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు



**బాలానగర్, ఏప్రిల్ 05 (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లి నియోజకవర్గం, ఫతేనగర్ డివిజన్‌లో మాదిగ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ప్రముఖ స్వాతంత్ర్య సమర యోధుడు, సామాజిక సంస్కర్త, భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహిం చారు. సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం జీవితాంతం కృషి చేసిన మహానుభావుడిని స్మరించుకుంటూ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం ఆధ్వర్యంలో విశేషంగా అన్నదానం కార్యక్రమం నిర్వహించి, స్థానిక ప్రజలకు భోజనం వడ్డించారు. ఈకార్యక్రమానికి సంఘం అధ్యక్షుడు కె.వై. దామోదర్ దాస్, ప్రధాన కార్యదర్శి కె. నందు, వైస్ ప్రెసిడెంట్ బాడోలా నగేష్, చీటకోరు కృష్ణ, రాము, బాబు, సంతోష్, చీటకోరు నరేందర్, కండెకర్ తదితరులు సమన్వయం చేశారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా మాజీ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్, టీపీసీసీ ప్రోటోకాల్ కార్యదర్శి సూరజ్ తివారి, కార్పొరేటర్ అభ్యర్థి కంచి మహేందర్ యాదవ్, గోల్కొండ సతీష్ పాల్గొని బాబూజీ సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమం లో నాయకులు మాధురి రాము, కుక్కల క్రాంతి కుమార్, వినయ్ ముదిరాజ్, కంచి రాజు, మాధురి సతీష్ తదితరులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. పెద్ద సంఖ్యలో స్థానిక ప్రజలు పాల్గొని బాబూజీకి ఘన నివాళులు అర్పించారు. సమానత్వం, సామాజిక న్యాయం కోసం పోరాడిన బాబూజీ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని ఈ సందర్భంగా పలువురు పిలుపునిచ్చారు.

## బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్

### - జగ్జీవన్ రామ్ గ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు



**కూకట్ పల్లి, ఏప్రిల్ 05 (ప్రజా జ్యోతి) :** స్వాతంత్ర్య సమరయోధుడు, మాజీ ఉప ప్రధానమంత్రి డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ 119వ జయంతి సందర్భంగా బాలానగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మట్టే ప్రసన్నకుమార్ ఆధ్వర్యంలో బాలానగర్ పరిధిలోని నర్సాపూర్ చౌరస్తాలోని ఆయన విగ్రహానికి కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు, నియోజకవర్గం మార్కెట్ కమిటీ చైర్మన్ కొండ కింది పుష్పా రెడ్డి, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఉపాధ్యక్షులు పులి శ్రీకాంత్ గౌడ్, సీనియర్ నాయకులు బి. సంజీవరావు, పులి శివ గౌడ్, బాల నరసింహ, ఆకుల నరేందర్, గజానంద్ శేఖర్, శివ, సత్యపాల్ రెడ్డి, ముప్పూరి బాలరాజు, మాదారి శీను, సదా గౌడ్, రవీందర్ గౌడ్, శ్రీకాంత్ గౌడ్, అర్షద్ సోను, ఆ మహనీయునికి పూలమాలల్ను వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మట్టే ప్రసన్న కుమార్ మాట్లాడుతూ అణగారిన వర్గాల ఆశాజ్యోతి, స్వాతంత్ర్య సమరయోధుడు, భారత మాజీ ఉప ప్రధానమంత్రి జగ్జీవన్ రామ్ జయంతి జరుపుకునే "సమతా దివస్" సందర్భంగా, సమాజంలోని వివక్షలకు వ్యతిరేకంగా సమానత్వం, ఐక్యత, సామాజిక న్యాయం కోసం దళిత నేత బాబు జగ్జీవన్ రామ్ అణగారిన వర్గాల హక్కులు, సామాజిక సమానత్వం కోసం పోరాడిన ఆయన, నిరుపేద కుటుంబంలో జన్మించి ఉన్నత స్థానాలకు ఎదిగిన మహనీయుడని అన్నారు. ఈ సందర్భంగా దేశవ్యాప్తంగా ఆయన సేవలను స్మరించుకుంటూ వారికి ఘన నివాళులు అర్పించార అని పేర్కొన్నారు.

## పీర్జాదిగూడలో వైభవంగా వెంకటేష్ టెక్స్‌టైల్స్ మెన్స్ వేర్ ప్రారంభోత్సవంలో హాజరైన తుంగతుర్తి రవి





**ఉప్పల్ ఏప్రిల్ 5 ప్రజా జ్యోతి** మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని పీర్జాదిగూడలో నూతనంగా ఏర్పాటు చేసిన వెంకటేష్ టెక్స్‌టైల్స్ ‌ మెన్స్ వేర్ షోరూమ్‌ను ఆదివారం ఘనంగా ప్రారంభించారు. కెనరా నగర్ బస్ స్టాప్ (వరంగల్ హైవే, పిల్లర్ నెం. 90) సమీపంలో ఏర్పాటు చేసిన ఈ షోరూమ్ ప్రారంభోత్సవానికి పీర్జాదిగూడ మాజీ మేయర్ అమర్ సింగ్ ,బోడుప్పల్ మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్,డిప్యూటీ మేయర్ కుర్ర శివ కుమార్ గౌడ్ పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆర్.వి. ఫౌండేషన్ చైర్మన్ తుంగతుర్తి రవి హాజరయ్యారు. ?ఈ సందర్భంగా తుంగతుర్తి రవి మాట్లాడుతూ స్థానిక ప్రజలకు అందుబాటులో నాణ్యమైన వస్త్రాలను సరికొత్త మెన్స్ వేర్ కలెక్షన్లను అందుబాటులోకి తీసుకువచ్చిన యాజమాన్యానికి ఆయన అభినందనలు తెలిపారు. వ్యాపార రంగంలో ఈ సంస్థ మరింతగా రాణించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డీసీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఏనుగు జలేందర్ రెడ్డి,లీగల్ సెల్ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, అమరేందర్ రెడ్డి,మేడిపల్లి వీరాంజనేయ స్వామి ఆలయ డైరెక్టర్ బండిరాళ్ల భాస్కర్, కవిడె కుమార్,నవీన్ యాదవ, రఘు, రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## తుర్కయంజాల్ లో హిందూ సమ్మేళనం ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ

**అబ్దుల్లాపూర్ మెట్టు ఏప్రిల్ 05 (ప్రజాజ్యోతి)** తుర్కయంజాల్ చౌరస్తాలోని శ్రీ సీతా రామచంద్రస్వామి ఆలయంలో తుర్కయంజాల్ హిందూ సమ్మేళన సమితి ఆధ్వర్యంలో ఈ నెల 18 శనివారం రోజు వహించబోయే హిందూ సమ్మేళన కార్యక్రమానికి సంబంధించిన ఆహ్వాన పత్రికను హిందూ సమ్మేళన సమితి అధ్యక్షులు సామ భీమ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శులు శంకర్ రావు, మల్లెల ప్రేమ్ సాయి ముఖ్య అతిథులుగా విచ్చేసి సమితి సభ్యులతో కలసి ఘనంగా ఆవిష్కరించడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ ఈనెల 18న శనివారం రోజు రాగన్నగూడ మెయిన్ రోడ్డుపై గల విద్యుత్ సబ్ స్టేషన్ ఖాళీ స్థలంలో హిందూ సమ్మేళనం కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథులుగా ఆధ్యాత్మికవేత్త శ్రీ మెల్లూరి నవీన్ శర్మ, శ్రీ జయరాం గురూజీ స్వామి వారిచేత అశీ పూర్వక అనుగ్రహ భూషణం లభిస్తుందన్నారు. రాష్ట్రీయ స్వయంసేవక సంఘం పెద్దల చేత మార్గదర్శనం లభిస్తుందని, అనంతరం వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాలు ఈ సమ్మేళనం కార్యక్రమంలో నిర్వహించడం జరుగుతుందని వారు తెలియజేశారు. తుర్కయంజాల్, మన్నెగూడ, రాగన్నగూడ, కమ్మగూడ, ఇంజాపూర్ పరిసర ప్రాంతాలలోని హిందూ బంధువులందరూ భారీ సంఖ్యలో విచ్చేసి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పలు కాలనీల అసోసియేషన్ సభ్యులు, సమ్మేళన సమితి కార్యకర్తలు పాల్గొన్నారు.



# అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం పోరాడిన మహోన్నత వ్యక్తి బాబు జగ్జీవన్ రామ్ : బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్

**కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 5(ప్రజా జ్యోతి)** 132– జీడిమెట్ల డివిజన్ కుత్బుల్లాపూర్ గ్రామం చౌరస్తాలో బాబు జగ్జీవన్ రామ్ జయంతిని పురస్కరించుకొని నిర్వహించిన కార్యక్రమంలో బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... అణగారిన వర్గాల అభివృద్ధి లేకుండా దేశం ముందుకు సాగదని తెలియజేస్తూ అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం కృషిచేసిన మహోన్నత వ్యక్తి బాబు జగ్జీవన్ రామ్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంసీడబ్ల్యూఏ సొసైటీ ప్రెసిడెంట్ జి. బలరాం, ప్రధాన కార్యదర్శి బి. బాల్ రాజ్, కోశాధికారి పరమేష్, సభ్యులు కృష్ణ, యాదయ్య,మల్లేష్, శ్రీనివాస్, పోచయ్య, రమేష్, శేష కుమార్, జి. రాకేష్ కుమార్, మధుసూదన్, మురళీ, మనోహర్, మాజీ కౌన్సిలర్ కిషన్ రావు, సంపత్ మాధవ రెడ్డి, కుంట సిద్దిరాములు, సుధాకర్ గౌడ్, జ్ఞానేశ్వర్ ముదిరాజ్, సమ్మయ్య నేత, నదీమ్ రాయ్, ఎల్లా గౌడ్, నార్లకంటి కుమార్, కాలే గణేష్, కుంట వేణు, బాల మల్లేష్, చంద్రశేఖర్ రెడ్డి, నారాయణ, అరుణా రెడ్డి, లావణ్య తదితరులు పాల్గొన్నారు.



# గోల్కొండ ఖిల్లా ఏరియా ప్రాంతంలో గంజాయి పట్టివేత

**- 38 గంజాయి పాకట్ల స్వాధీనం**

**- 2.03 కేజీల గంజాయి స్వాధీనం**



**శేరిలింగంపల్లి, ఏప్రిల్ 05 (ప్రజాజ్యోతి):** హైదరాబాద్ కు చెందిన మహమ్మద్ అహ్మద్, మహమ్మద్ నజీర్ అనే వాళ్లు మహారాష్ట్రలో చదువుకుంటున్నారు. వారు అక్కడి నుంచి పంపించిన గంజాయిని సాంఖ్య వ్యక్తులకు అమ్మకాల అమ్మకాల కోసం పంపిస్తూ ఉన్నారని ఎస్ టి ఎఫ్ ఏ టీం లీడర్ అంజిరెడ్డి తెలిపారు. ఈ సమాచారం అందుకున్న ఎస్టిఎఫ్ సిబ్బంది గోల్కొండ ప్రాంతంలో గంజాయి అమ్మకాలు జరుపుతుండగా కొందరిని పట్టుకున్నారు. వారి నుంచి 308 గంజాయి పాకెట్లను స్వాధీనం చేసుకున్నారు. పట్టుకున్న గంజాయి పాకెట్లను తూకం వేయగా 2.03 కేజీల గంజాయిగా ఉన్నట్లు గుర్తించారు. ఈ కేసులో 11 మందిపై కేసు నమోదు చేశారు ఏడుగురిని అరెస్ట్ చేశారు. నిందితుల వద్ద 3 టూ వీలర్స్ ను 3 ఆటోలను కూడా స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో మహమ్మద్ పరాహాన్, మహమ్మద్ వసీం, మహమ్మద్ మోహాసిన్, మహమ్మద్ అన్వర్, మమ్మద్ ఆఫ్రాన్, సయ్యద్ అమీర్ అలీ, మహమ్మద్ ఇమ్రాన్ లను అరెస్ట్ చేశారు. ఈ కేసులో అమన్ అలీ షాన్వాస్, మహబూబ్ మహమూద్ అహ్మద్, నజీర్లు పరారీలో ఉన్నట్లు తెలిపారు. నిందితులను గంజాయిని గోల్కొండ ఎక్సైజ్ స్టేషన్లో అప్పగించినట్లు ఎస్టిఎఫ్ ఏ టీం అంజిరెడ్డి తెలిపారు.



# క్రీడలు క్రమశిక్షణను, ఐక్యతను, పోటీ తత్వాన్ని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయి




**-నేటి తరం యువత పెడదారి పట్టకుండా క్రీడలపైన ఆసక్తి పెంపొందించుకోవాలి**

**- పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం**

**కూకట్ పల్లి, ఏప్రిల్ 05 (ప్రజా జ్యోతి) :** శ్రీ గౌరీ గవర సేవ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన గవరస్ ప్రీమియర్ లీగ్ (జీపీఎల్ ) క్రికెట్ టోర్నమెంట్ పోటీల ముగింపు వేడుకలు లొయోల కాలేజ్ గ్రౌండ్ లో ఆదివారం సాయంత్రం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీ–రంగం విచ్చేసి విజేత జట్లకు ట్రోఫీలు, బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ క్రీడల్లో పాల్గొనడం వల్ల శారీరక దృఢత్వం మాత్రమే కాకుండా మానసిక ఆరోగ్యం, క్రీడాస్ఫూర్తి కూడా పెరుగుతాయని, క్రీడలు క్రమశిక్షణ, ఐక్యత, పోటీ తత్వాన్ని అలవర్చుతూ యువతను ఆరోగ్యకరమైన, సానుకూల మార్గంలో నడిపిస్తాయని తెలిపారు. విద్యార్థి దశ నుండి క్రీడలపై ఆసక్తి పెంపొందించాలని కోరారు. తెలంగాణ రాష్ట్రప్రభుత్వం ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి క్రీడలను ప్రోత్సహిస్తూ, రాష్ట్రబడ్జెట్ లో క్రీడలను ప్రత్యేక నిధులు మంజూరు చేస్తున్నారని, యువత క్రీడల్లో రాణించాలని పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరి జీవితంలో క్రీడలు భాగం కావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణ, బుద్ధ రమణ బాబు, శశిధర్, రామ్ కుమార్, ఆదివిష్ణు, ఆర్గనైజర్లు రాజేష్, సత్యనారాయణ, బాలాజీ, క్రీడ బృందాలు రెడ్ ఛార్జర్స్, గోల్డెన్ నైట్స్, బ్లూ వారియర్స్, టైటాన్స్ ప్లేయర్స్, క్రీడాకారులతోపాటు క్రీడాభిమానులు పెద్ద సంఖ్యలో హాజరైనారు.

# ఘనంగా భారతీయ జనతా పార్టీ

## తెలంగాణ రాష్ట్ర మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు మేకల శిల్పారెడ్డి జన్మదిన వేడుకలు



**ఉప్పల్ ఏప్రిల్ 5 ప్రజా జ్యోతి** ఉప్పల్ డివిజన్ భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు మార్నేని ఫణీంద్ర ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర మహిళా మోర్చా అధ్యక్షురాలు మేకల శిల్పారెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి ఈ కార్యక్రమానికి భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర మహిళా మోర్చా నాయకత్వంతో పాటు మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ కేంద్ర కార్మిక శాఖ మంత్రి కిషన్ రెడ్డి నిజామాబాద్ ఎంపీ అరవింద్ ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి కామారెడ్డి ఎమ్మెల్యే కాటి పల్లి వెంకటరమణారెడ్డి ఎమ్మెల్సీ మల్కా కొమురయ్య పలువురు ఎమ్మెల్సీలు అన్ని డివిజన్ల అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులతో పాటు డివిజన్ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై శిల్పారెడ్డికి ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా మర్నేని ఫణింద్ర మాట్లాడుతూ త్వరలో చట్టసభలలో పాల్గొననున్న మా రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు మేకల శిల్పారెడ్డికి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ మా ఆహ్వానాన్ని స్వీకరించి వచ్చిన భారతీయ జనతా పార్టీ కుటుంబ సభ్యులు కేంద్ర రాష్ట్ర మంత్రులు ఎమ్మెల్సీలు నాయకులు కార్యకర్తలు ప్రతి ఒక్కరికి పేరు పేరునా ధన్యవాదాలు, ప్రతి విషయంలో నాతో సహకరించిన ఉప్పల్ డివిజన్ కమిటీకి ప్రత్యేక అభినందనలు తెలియజేస్తున్నాం అన్నారు

# బాబు జగ్జీవన్‌రామ్ సేవలు చిరస్మరణీయం

**- చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య**

**- చేవెళ్లలో ఘనంగా బాబు జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలు**

**- నివాళి అర్పించిన పార్టీలు, ప్రజాసంఘాల నాయకులు**



**చేవెళ్ల, ఏప్రిల్ 5(ప్రజా జ్యోతి):** ఉప ప్రధానిగా, కేంద్ర మంత్రిగా, పార్లమెంట్ సభ్యుడిగా బాబూ జగ్జీవన్‌రామ్ దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య పేర్కొన్నారు. బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా చేవెళ్ల మున్సిపాలిటీ కేంద్రంలో వివిధ పార్టీలు, ప్రజాసంఘాల నాయకులు కలిసి విగ్రహానికి పూలమాలలు సమర్పించి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ఉప ప్రధానిగా, కేంద్ర మంత్రిగా, పార్లమెంట్ సభ్యుడిగా దేశానికి ఆయన అందించిన సేవలు అమూల్యమని అన్నారు. 1908 ఏప్రిల్ 5 న బీహార్ రాష్ట్రంలోని చంద్వా గ్రామంలో జన్మించిన జగ్జీవన్‌రామ్ స్వాతంత్ర్య సమరయోధుడిగా, సంఘ సంస్కర్తగా, అణగారిన వర్గాల ఆశాజ్యోతిగా నిలిచారని కొనియాడారు. మున్సిపల్ చైర్‌పర్సన్ దేవర సమత వెంకట్ రెడ్డి మాట్లాడుతూ... కార్మికుల హక్కులు, రైతుల సంక్షేమం, సమానత్వం కోసం జీవితాంతం పోరాడిన మహానేతగా జగ్జీవన్‌రామ్ నిలిచిపోయారని అన్నారు. ఆయన ఆశయాలు నేటి సమాజానికి మార్గదర్శకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బండారి శైలజ ఆగిరెడ్డి, కౌన్సిలర్లు మధ్యల శ్రీనివాస్, అత్తెల్లి మనిషా, కృష్ణా నాయక్, బీజేపీ నాయకులు డాక్టర్ వైభవ రెడ్డి, అత్తెల్లి అనంతరెడ్డి, శంకర్ గౌడ్, సంఘం నాయకులు కొజ్జంకి యాదయ్య, కొజ్జంకి సుదర్శన్, కందాడ మాణిక్యం, పొట్ట నరసింహులు, అశోక్, కందాడ బాలరాజ్, సిద్ధి రాజు మిట్టు తదితరులు పాల్గొన్నారు.



## భవాని నగర్ రేషన్ షాప్ వద్ద గుమ్మడిన జనం



**బోయిన్‌పల్లి, ఏప్రిల్ 5 (ప్రజా జ్యోతి):** భవాని నగర్ ప్రాంతంలోని రేషన్ దుకాణం వద్ద ఆదివారం ప్రజలు భారీగా గుమిగూడారు. మూడు నెలలకు ఒకసారి మాత్రమే రేషన్ సరఫరా చేయడంతో స్థానికులు పెద్ద ఎత్తున వచ్చి బారులుతీరి నిలబడ్డారు. దీంతో రేషన్ షాప్ పరిసర ప్రాంతం జనంతో కిక్కిరిసిపోయింది. ఒకవైపు ఎండాకాలం కావడంతో మండే ఎండలో గంటల తరబడి నిలబడి రేషన్ తీసుకోవాల్సి వస్తోందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అంతేకాక సాయంత్రం సమయంలో దోమల బెడద కూడా తీవ్రంగా ఉండటంతో మహిళలు, వృద్ధులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. రేషన్ పంపిణీ సక్రమంగా, సమయానికి జరగేలా అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. అలాగే ఒకేసారి కాకుండా దశలవారీగా పంపిణీ చేస్తే జనసమ్మర్ధం తగ్గుతుందని ప్రజలు అభిప్రాయపడుతున్నారు.

## బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహణ



**బోయిన్‌పల్లి, ఏప్రిల్ 05. (ప్రజా జ్యోతి):** అణగారిన వర్గాల అభ్యున్నతికి విశేషంగా కృషి చేసిన స్వాతంత్ర్య సమరయోధుడు, మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి సందర్భంగా న్యూ బోయిన్‌పల్లి పరిధిలోని చిన్నతోకట్ట నక్కలపల్లి, సంజీవయ్య నగర్ వీకర్ సెక్షన్, బాపూజీనగర్ బస్తీలలో ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్ హాజరై బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి మరియు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళితులు మరియు అణగారిన వర్గాల హక్కుల కోసం బాబు జగ్జీవన్ రామ్ జీవితాంతం పోరాటం చేశారని తెలిపారు. సమాజంలో సమానత్వం, సామాజిక న్యాయం సాధించేందుకు ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. వివిధ బస్తీల్లో వేర్వేరుగా నిర్వహించిన ఈ జయంతి కార్యక్రమాల్లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ముప్పిడి మధుకర్, అజిత్ కళ్యాణ్, కరణ్ సింగ్, సంపంత్, శ్రీకాంత్, డి.ఎం. అశోక్ కుమార్, రవి, ప్రభాకర్, వెంకటేష్, నిత్యానంద్, జాజుల క్రాంతి, సీతారాం వరప్రసాద్, ముకేశ్ యాదవ్, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## షాబాద్ మండలంలో ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ 118 వ జయంతి వేడుకలు

**- షాబాద్- నాగర్ గూడ లో జయంతి వేడుకలు**



**షాబాద్ ఏప్రిల్ 5 (ప్రజాజ్యోతి)** షాబాద్ మండల పరిధిలోని వివిధ గ్రామాలలో స్వాతంత్ర్య సమరయోధుడు, మాజీ ఉప ప్రధాని,సంఘ సంస్కర్త, బహుజన నాయకుడు డా. బాబు జగ్జీవన్ రామ్ 118 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన గుడి మల్కాపూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కావలి చంద్రశేఖర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి ని పురస్కరించుకొని ఆదివారం ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... స్వాతంత్ర్య సమరయోధుడు,కార్మికుల హక్కుల కోసం, రైతుల సంక్షేమం కోసం, దేశ ఆర్థికాభివృద్ధి కోసం, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం చివరి శ్వాస వరకు పనిచేసిన గొప్ప నాయకుడు, తొలి దళిత ఉప ప్రధాని,ఆయన జీవితం స్ఫూర్తిదాయకం అని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచ్ లు గుండాల అశోక్, కుమ్మరి చెన్నయ్య, సర్పంచుల సంఘం అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి, ఎర్రోళ్ల యాదయ్య,దండు రాహుల్ ,బండ మహేందర్ గౌడ్, గడ్డం చంద్రయ్య, రాపోల్ నర్సింలు, రమేష్, సీనియర్ నాయకులు తమ్మలి రవీందర్,శేఖర్ షాబాద్ నగర్ కూడా యూజర్ నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# యెన్కెపల్లిలో ఘనంగా ఈస్టర్ పర్వదినం వేడుకలు

**- సమాజానికి ప్రేమ, శాంతి సందేశం ఇచ్చిన పాస్టర్ జాన్ వెస్లీ**

**- ప్రార్థనలతో మారుమోగిన చర్చిలు -- భారీగా హాజరైన భక్తులు**



**మొయినాబాద్ : ఏప్రిల్ 05 (ప్రజా జ్యోతి)** మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని యెన్కెపల్లి గ్రామంలో ఈస్టర్ పర్వదిన వేడుకలు అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించబడ్డాయి. తెల్లవారుజామున నుంచే క్రైస్తవ భక్తులు ప్రార్థనా మందిరాలకు తరలివచ్చి ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. యేసు క్రీస్తు పునరుత్థానాన్ని స్మరించుకుంటూ ఆధ్యాత్మిక వాతావరణంలో వేడుకలు కొనసాగాయి. ఈ సందర్భంగా పాస్టర్ జాన్ వెస్లీ ప్రసంగిస్తూ, యేసు క్రీస్తు చూపిన ప్రేమ, క్షమ, సేవా భావాలను ప్రతి ఒక్కరూ జీవితంలో ఆచరించాలని పిలుపునిచ్చారు. సమాజంలో శాంతి, ఐక్యత నెలకొల్పడానికి ఈస్టర్ సందేశం ఎంతో ముఖ్యమని ఆయన పేర్కొన్నారు. కష్టకాలాల్లో కూడా విశ్వాసం కోల్పోకుండా ముందుకు సాగాలని సూచించారు. వేడుకలలో భాగంగా ప్రత్యేక ప్రార్థనలు, గీతాలాపనలు, బైబిల్ పఠనం నిర్వహించగా, చిన్నారులు ఆధ్యాత్మిక గీతాలతో ఆకట్టుకున్నారు. కార్యక్రమానికి గ్రామంలోని క్రైస్తవ కుటుంబాలు పెద్ద సంఖ్యలో హాజరై ప్రార్థనలు చేశారు. చివరగా భక్తులకు ఆశీర్వాదాలు అందజేసి, పరస్పరం ఈస్టర్ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. గ్రామంలో సోదరభావం, ఆనందోత్సాహం వెల్లివిరిసింది. చర్చి సభ్యులు పాల్గొన్నారు

## తెలంగాణ దళిత సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా డా. బాబూ జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

**- దళితుల హక్కుల సాధన కోసం ఆయన చేసిన సేవలు చిరస్మరణీయం**

**- కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు**



**బాలానగర్,ఏప్రిల్ 5,( ప్రజా జ్యోతి):** తెలంగాణ దళిత సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో డా. బాబూ జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. బాలానగర్ నర్సాపూర్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డా. బాబూ జగ్జీవన్ రామ్ కాంస్య విగ్రహానికి కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ముఖ్య అతిథిగా విచ్చేసి బాలానగర్ మాజీ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డితో కలిసి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతికి జీవితాంతం కృషి చేసిన మహానుభావుడు డా. బాబూ జగ్జీవన్ రామ్ అని కొనియాడారు. సామాజిక సమానత్వం, దళితుల హక్కుల సాధన కోసం ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ దళిత సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి చింతా నర్సింగ్ రావు, కోశాధికారి సుంకే దీప్తి, సలహాదారులు మల్లిగారి లక్ష్మీనారాయణ, జేరిపోతుల రవీందర్ రావు, అశోక్ చిత్తారి, ఉపాధ్యక్షుడు మోతె బాలరాజు, మహంకాళి సూర్యనారాయణ, ఎడ్ల ప్రభాకర్, కనకం రవి, అమర్ నాథ్, హెచ్ఎల్ అశోక్, అదిముల్ల రాము, రమేష్, సత్యనారాయణ, మధు, బాబా అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## బాబు జగ్జీవన్ రామ్ జయంతి ఉత్సవాలు మల్కాజ్‌గిరిలో ఘనంగా

**- దళిత సేవకులకు సత్కారం -**

**- కులాంతర దంపతులకు ప్రోత్సాహక బాండ్లు**



**అల్వాల్ , ఏప్రిల్ 5 (ప్రజా జ్యోతి )** అల్వాల్ లో దళిత , బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి, భారతదేశ మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ గారి 119వ జయంతి ఉత్సవాలు మేడ్చల్--మల్కాజ్‌గిరి జిల్లా, అల్వాల్షె డ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించబడ్డాయి. మల్కాజ్‌గిరి నియోజకవర్గంలోని చింతల్ బస్తీలో గల బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం వద్ద జరిగిన ఈ కార్యక్రమానికి మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే శ్రీ మర్రి రాజశేఖర్ రెడ్డి గారు నాయకత్వం వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ గారు మరియు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారి విగ్రహాలకు జిల్లా అదనపు కలెక్టర్ శ్రీ ఫైజాన్ అహ్మద్, ఐఏఎస్, జోనల్ కమిషనర్ శ్రీ సంచిత్ గంగ్వార్, ఐఏఎస్, జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులతో కలిసి ఎమ్మెల్యే పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. తరువాత సభా స్థలిలో జ్యోతి ప్రజ్వలన చేసి జయంతి ఉత్సవ సభను ప్రారంభించారు. సభలో భాగంగా సమాజంలో సమానత్వాన్ని ప్రోత్సహించే లక్ష్యంతో కులాంతర వివాహాలు చేసుకున్న ఆరుగురు దంపతులకు రూ. 2. 50 లక్షల విలువ గల ఫిక్స్‌డ్ డిపాజిట్ బాండ్లను ప్రోత్సాహకంగా అందజేశారు. అలాగే దళిత సమాజానికి విశేష సేవలు అందించిన 40 మంది ప్రముఖులను గుర్తించి "దళిత రత్న" అవార్డులతో సత్కరించారు. శాలువాలతో ఘనంగా గౌరవించి, వారి సేవలను ప్రశంసించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీ మర్రి రాజశేఖర్ రెడ్డి గారు మాట్లాడుతూ, దళిత మహనీయుల జయంతి ఉత్సవాలను జిల్లా స్థాయిలో నిర్వహించడం తనకు గౌరవంగా భావిస్తున్నానని తెలిపారు. మల్కాజ్‌గిరి అభివృద్ధి కోసం తెలంగాణ ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి గారి



## కందవాడలో ఘనంగా ఈస్టర్ సూర్యోదయ ఆరాధన

**- ఆనందోత్సవాల మధ్య పునరుత్థాన సందేశం**

**చేవెళ్ల ఏప్రిల్ 5(ప్రజా జ్యోతి):** ఈస్టర్ పండుగ సందర్భంగా కందవాడ గ్రామంలోని తార్ మెథడిస్ట్ చర్చి వద్ద ఆదివారం తెల్లవారుజామున సూర్యోదయ ఆరాధనను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. సంఘ సభ్యులందరూ ఆనందోత్సవాల మధ్య పాల్గొని ఏసుక్రీస్తు పునరుత్థానాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా సంఘ కాపరి రెవరెండ్ విజయ్ కుమార్ పాస్టర్ దైవ వాక్యాన్ని వినిపిస్తూ, ఏసుక్రీస్తు పునరుత్థానం మానవాళికి ఆశ, విశ్వాసానికి ప్రతీక అని వివరించారు. ప్రేమ, క్షమ, త్యాగమే క్రైస్తవ జీవన సారాంశమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ పెద్దలు గిరిగళ్ళ నవీన్ కుమార్, నేరియ సంజీవ్, పాలమాకుల శేఖర్, గిరిగళ్ళ అరుణ్, బండ ప్రభువు, గిరిగళ్ళ సాగర్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

**-బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి బాబు జగ్జీవన్ రామ్..**

**-బాబు జగ్జీవన్ రామ్‌కు భారతరత్న ఇవ్వాలని ఎమ్మార్పీఎస్ డిమాండ్.**



**తలకొండపల్లి ఏప్రిల్05 (ప్రజాజ్యోతి):** భారత ఉప ప్రధానమంత్రి,స్వాతంత్ర సమరయోధుడు,ఆధునిక భారతదేశ నిర్మాణంలో కీలకపాత్ర పోషించిన రాజకీయ దురంధరుడు సుదీర్ఘకాలం పార్లమెంట్లో సభ్యుడిగా దేశ ప్రజలకు విశేషమైన సేవలు అందించిన యోధులు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అని ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి పోతుగంటి కృష్ణ మాదిగ అన్నారు.ఆదివారం తలకొండపల్లి మండల కేంద్రంలోని అంబేద్కర్ భవనం వద్ద ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి మరియు డాక్టర్ బాబ సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి నాయకులందరూ కలిసి పూలమాలు వేసి నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా అధికారప్రతినిధి పోతుగంటి కృష్ణ మాదిగ మాట్లాడుతూ... డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ భారత రాజ్యాంగాన్ని రచించారు. రాజ్యాంగాన్ని ఆమోదించేందుకు గాను చట్ట సభలలో ఉండి పోరాడి సాధించి పెట్టిన ఘనత బాబు జగ్జీవన్ రామ్‌ది కీలకపాత్ర పోషించారన్నారు. క్రికెట్ ఆడిన సచిన్ టెండూల్కర్‌కి,పాటలు పాడే లతా మంగేష్కర్‌కి భారత ప్రభుత్వం భారతరత్న అవార్డు ఇవ్వడం జరిగిందని ఆయన అన్నారు. భారతదేశానికి సుదీర్ఘంగా 50సంవత్సరాల పాటు వివిధ శాఖలలో మంత్రివర్యులుగా పనిచేస్తూ అనేక చట్టాలను తెచ్చిపెట్టి దేశానికి ఎంతో మేలు చేసినటువంటి డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్‌కి భారతరత్న ఇవ్వకపోవడం బాధాకరమన్నారు. భారత ప్రభుత్వం తక్షణమే డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్‌కి భారతరత్నను ప్రకటించాలని ఎమ్మార్పీఎస్ అధ్వర్యంలో డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తలకొండపల్లిమాజీ ఎంపీపీ లక్ష్మీదేవి రఘురాములు,మాజీ జెడ్పిటిసి పద్మ నర్సింహ్మ ముదిరాజ్,మాజీ ఉప సర్పంచ్ పోతుగంటి యధయ్య,మాజీ ఎంపీటీసీ రాములు,మాజీ సర్పంచ్ అనురాధ నరేందర్ గౌడ్,సీనియర్ నాయకులు డేవిడ్,పోతుగంటి శ్రీకాంత్ మాదిగ,కృష్ణ,రమేష్,నారాయణ,చలిచిమల మల్లేష్,కటికెల పాండు యాదవ్,వార్డు సభ్యులు పెరుమాండ్ల మల్లేశ్వరి జంగయ్య,శ్రీశైలం,రాములు,విజయ్ కుమార్,మల్లేష్,నర్సిం హ్మ,సురేష్,మహేష్,ఉపేందర్,పుట్ట నాగరాజ్,జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# నోటిని అదుపులో ఉంచుకోవాలి లేదంటే ఖబడ్దార్

**- మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు**

**-ప్రశాంత్ కుమార్ రెడ్డి తొడలు కొట్టడం అహంకారానికి నిదర్శనం**

**- ఎమ్మెల్యేను విమర్శించే నైతిక హక్కు లేదు**

**-అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తుంటే అడ్డురావద్దు**

**-విలేకరుల సమావేశం నిర్వహించిన కాంగ్రెస్ నేతలు**



**యాచారం, ఏప్రిల్ 05 (ప్రజాజ్యోతి):** మాజీ ఎమ్మెల్యే కిషన్ రెడ్డి తనయుడు మంచి రెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి తన నోటిని అదుపులో ఉంచుకోవాలని లేదంటే ఖబర్దార్ అని మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు ఇతర కాంగ్రెస్ నేతలు హెచ్చరించారు. ఆదివారం మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మస్కు నరసింహ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. మాజీ ఎంపీపీ, జిల్లా అధికార ప్రతినిధి వరికుప్పల సుధాకర్, మండల అధ్యక్షుడు మస్కు నరసింహ మాట్లాడారు. మాజీ ఎమ్మెల్యే తనయుడు గుండాల ప్రవర్తిస్తూ తన తండ్రి వయసున్న ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డిని బిడ్డ అంటూ తొడలు కొట్టడం అహంకారానికి నిదర్శనం, ప్రజాస్వామ్యానికి సిగ్గుచేటని అన్నారు. బిఆర్ఎస్ కౌన్సిలర్లు ఔటర్ రింగ్ రోడ్డు వద్ద తమను భయభ్రాంతులకు గురి చేయడంతో న్యాయస్థానాన్ని ఆశ్రయించామని చెప్పారు. మున్సిపల్ ఎన్నికల్లో 5, 6 స్థానాలు 35 ఓట్ల తేడాతో కాంగ్రెస్ పార్టీ కోల్పోయిందని చెప్పారు. మున్సిపల్ పరిధిలో 3,500 పైచిలుకు ఓట్లు కాంగ్రెస్ పార్టీకి అధికంగా వచ్చాయన్నమాట వాస్తవం అన్నారు. ప్రభుత్వ 100 పడకల ఆసుపత్రి, ఇబ్రహీంపట్నం చెరువు కట్ట సుందరీ కరణ, 200 కోట్లతో 100 రోడ్లకు శంకుస్థాపనలు ఇలా పెద్ద ఎత్తున ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తుంటే బిఆర్ఎస్ నాయకులు ఓర్వడం లేదన్నారు. 40,000 ఓట్ల మెజారిటీతో గెలిచిన ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డిని రెండున్నర ఏళ్లుగా మొద్దు నిద్రపోయి నేడు ప్రజల్లోకి వచ్చి అవాక్కులు, చవాక్కులు చెప్పడం సరైన పద్ధతి కాదన్నారు. మాజీ ఎమ్మెల్యే స్వంత గ్రామములో సర్పంచ్ గా, సహకార బ్యాంకు చైర్మన్ గా ఓడిపోయారని తమ ఎమ్మెల్యేను విమర్శించే నైతిక హక్కు లేదన్నారు. నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని అభివృద్ధికి అవరోధంగా అడ్డు రావద్దని చెప్పారు. కార్యక్రమంలో రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గుండ్ల వెంకట్ రెడ్డి , మార్కెట్ కమిటీ డైరెక్టర్ గులాం అక్బర్ , జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికారప్రతినిధి వరికుప్పల సుధాకర్, జిల్లా నాయకులు ముచ్చర్ల సంపత్ , సర్పంచ్ సపావత్ కిషన్ నాయక్ , కిసాన్ సెల్ మండల్ ప్రెసిడెంట్ లిక్కి పాండురంగారెడ్డి, బి సి సెల్ మండల్ ప్రెసిడెంట్ వరికుప్పల తిరుమలేశ, నాయకులూ దేంది రవీందర్ రెడ్డి , నర్రె శ్రీశైలం , డి జె యాదగిరి, వార్డు సభ్యులు సాజిద్ తదితరులు పాల్గొన్నారు .

# దీనదయాళ్ ఉపాధ్యాయ ఆలోచనలతో సేవా దిశగా బీజేపీ ప్రశిక్షణ మహాభియాన్--2026

**-అంత్యోదయ స్ఫూర్తితో సేవకు బీజేపీ సంకల్పం**



**అల్వాల్ ఏప్రిల్ 5(ప్రజా జ్యోతి )** భారతీయ జనతా పార్టీ అల్వాల్ సర్కిల్, మల్కాజిగిరి అసెంబ్లీ ఆధ్వర్యంలో పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ గారి జయంతి సందర్భంగా "ప్రశిక్షణ మహాభియాన్--2026" కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో బీజేపీ సుజాత మొయ్యి, అజిత్, పద్మిని, పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమం ప్రారంభంలో పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ గారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయన జీవితం, సేవలు, దేశాభివృద్ధికి చేసిన కృషిని స్మరించుకుంటూ ప్రసంగాలు నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ ప్రతిపాదించిన "అంత్యోదయ" సిద్ధాంతం సమాజంలోని చివరి వ్యక్తి వరకు అభివృద్ధి ఫలాలు చేరేల చేయడమే లక్ష్యంగా ఉందని పేర్కొన్నారు. ప్రతి కార్యకర్త ఈ సిద్ధాంతాన్ని ఆచరణలో పెట్టి, సమాజ సేవలో ముందుండాలని పిలుపునిచ్చారు. ప్రశిక్షణ మహాభియాన్ ద్వారా పార్టీ సిద్ధాంతాలు, విధానాలు, ప్రభుత్వ పథకాలపై అవగాహన పెంపొందించడంతో పాటు, కార్యకర్తలలో సేవా భావాన్ని పెంపొందించడమే ప్రధాన ఉద్దేశ్యమని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజలతో మరింత దగ్గరగా మమేకమవుతూ, వారి సమస్యలను తెలుసుకొని పరిష్కార మార్గాలు చూపగలమని అన్నారు. కార్యక్రమం ముగింపులో పాల్గొన్న వారందరూ పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ గారి ఆలోచనలను అనుసరిస్తూ, సమాజంలోని ప్రతి వర్గానికి సేవలందించేందుకు కట్టుబడి పనిచేస్తామని సంకల్పం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం ప్రాంతీయ రాజకీయ వర్గాల్లో విశేష ప్రాధాన్యతను సంతరించుకుంది.



# 2,813 మందితో మానవ ఇన్ఫినిటీ చిహ్నం ఆవిష్కరణ

**- ఆటిజం పట్ల అవగాహన కల్పించేందుకు ప్రయత్నం**

**- ఇండియా మరియు ఆసియా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో చోటు**



**సోమాజిగూడ,ఏప్రిల్ 5(ప్రజాజ్యోతి) :** సమ్మిళిత సమాజం పట్ల తమకున్న నిబద్ధతను చాటుతూ 2813 మందికి పైగా వ్యక్తులు ఏకమై మానవ ఇన్ఫినిటీ చిహ్నాన్ని విజయవంతంగా ప్రదర్శించారని నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ న్యూరోడైవర్సిటీకి ప్రపంచవ్యాప్త గుర్తు అయిన ఈ చిహ్నాన్ని మార్ష్వం - రెజొనేటింగ్ రెసిలియన్స్ సంస్థ, విక్కీ హోలిస్టిక్ చైల్డ్ డెవలప్‌మెంట్ కౌన్సిల్ మరియు గూగుల్ డెవలపర్ గ్రూప్ హైదరాబాద్ భాగస్వామ్యంతో నిర్వహించిన ఇన్ఫినిటీ - హ్యూమన్ ఎడిషన్ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేశారన్నారు. ఈ భారీ ప్రదర్శన ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ మరియు ఆసియా బుక్ ఆఫ్ రికార్డ్స్ గుర్తింపు పొంది ఒక కీలక మైలురాయిని అధిగమించిందన్నారు. న్యూరోడైవర్స్ వ్యక్తుల పట్ల అవగాహన, అంగీకారం మరియు సమ్మిళితత్వాన్ని పెంపొందించే దిశగా సాగుతున్న సామూహిక ప్రయత్నాల్లో ఇది ఒక గొప్ప ఘట్టంగా నిలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆటిజం స్పెక్ట్రమ్‌లో ఉన్న వ్యక్తులు, వారి కుటుంబ సభ్యులు, విద్యార్థులు, అధ్యాపకులు, వైద్య నిపుణులు మరియు స్వచ్ఛంద సంస్థలు కలిసి సమ్మిళిత సమాజం కోసం తమ మద్దతును ప్రకటించారన్నారు. డాక్టర్ నబాత్ మాట్లాడుతూ ఇన్ఫినిటీ హ్యూమన్ ఎడిషన్ అనేది సానుభూతి, అవగాహన మరియు అంగీకారాన్ని చాటిచెప్పే ఒక సామూహిక వేదిక అని పేర్కొన్నారు. వేల సంఖ్యలో ప్రజలు ఒకచోట చేరి ఈ న్యూరోడైవర్సిటీ చిహ్నాన్ని రూపొందించడం చూస్తుంటే, సమ్మిళితత్వం అనేది కేవలం మాటల్లోనే కాకుండా ఒక ఉమ్మడి బాధ్యతగా మారుతోందని అర్థమవుతోందని చెప్పారు. ఈ రికార్డు కేవలం సంఖ్యల గురించి మాత్రమే కాదని, ఇది అందరినీ కలుపుకుపోయే తత్వానికి నిదర్శనమని అన్నారు. న్యూరోడైవర్స్ వ్యక్తులు మరియు వారి కుటుంబాలకు మరింత మద్దతునిచ్చే వాతావరణాన్ని నిర్మించడంలోనూ, వారి గురించి సాగుతున్న చర్చలలో మార్పు తీసుకురావడంలోనూ సామూహిక కృషికి ఉన్న బలాన్ని ఈ కార్యక్రమం చాటి చెప్పిందన్నారు .

# బాబు జగ్జీవన్ రామ్ ఆశయాలు కొనసాగిస్తాం

**అంబేడ్కర్ జగ్జీవన్ రామ్ కమిటీ అధ్యక్షులు సిద్ధాపురం శ్రీకాంత్**

**చౌదర్పల్లిలో ఘనంగా జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు**



**యాచారం, ఏప్రిల్ 05 (ప్రజాజ్యోతి):** బాబూ జగజీవన్ రామ్ ఆశయాలు కొనసాగిస్తామని అంబేడ్కర్, జగ్జీవన్ రామ్ కమిటీ అధ్యక్షుడు సిద్దాపురం శ్రీకాంత్ చెప్పారు. చౌదర్పల్లిలో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో సర్పంచ్ కేశమోని రాజు కమిటీ సభ్యులు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. స్వాతంత్ర సమరయోధునిగా, సంఘసంస్కర్తగా ఆయన గణనీయమైన సేవలు అందజేశారని కొనియాడారు. అట్టడుగు వర్గాల అభ్యున్నతికి జగ్జీవన్ రామ్ అనన్య సామాన్యమైన కృషి చేశారని చెప్పారు. ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరు స్ఫూర్తిదాయకంగా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## సంగాయిపల్లిలో ఆంజనేయ స్వామి ఆలయ నిర్మాణ స్థల పరిశీలన



**తలకొండపల్లి ఏప్రిల్05 (ప్రజాజ్యోతి):** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల పరిధిలోని రాంపూర్ గ్రామ పంచాయతీకి చెందిన సంగాయిపల్లి గ్రామంలో శివాంజనేయ స్వామి ఆలయ స్థలాన్ని ఆదివారం రాంపూర్ హనుమాన్ దేవాలయ మాజీ చైర్మన్ ముక్తాల నరసింహా గౌడ్,మాజీ సర్పంచ్ మిద్దెల శ్యామ్ సుందర్ రెడ్డిలు నాయకులతో కలిసి పరిశీలించారు. గ్రామంలో శివాంజనేయ స్వామి ఆలయ నిర్మాణం కోసం కమిటీ సభ్యులతో కలిసి పలు విషయాలు చర్చించినట్లు తెలిపారు. వచ్చే ఆదివారం గ్రామంలోని పెద్దలు,యువకులు అందరూ కలిసి మరిన్ని అంశాలను చర్చించి తుది నిర్ణయాలు తీసుకునేందుకు కమిటీ సభ్యులు, పెద్దలు నిర్ణయించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాజకీయం చేయకుండా అందరూ సమష్టిగా నిర్ణయం తీసుకుందామని హనుమాన్ దేవాలయ మాజీ చైర్మన్ ముక్తాల నరసింహా గౌడ్ కొనియాడారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు రమేష్,నాయకులు తిరుపతి రెడ్డి,జనార్ధన్ రెడ్డి,పబ్బ మహేందర్ తదితరులు ఉన్నారు.

## శిలువ త్యాగం ప్రేమకు మహత్తర సాక్ష్యం

**- బ్రదర్ షరీఫ్**

**- వైభవంగా ఎన్కేపల్లిలో ఈస్టర్ వేడుకలు**



**చేవెళ్ల ఏప్రిల్ 05(ప్రజా జ్యోతి):** యేసు క్రీస్తు పునరుత్థానం మానవాళి రక్షణకు మార్గదర్శకమని దైవసేవకులు బ్రదర్ షరీఫ్ అన్నారు. చేవెళ్ల మండలంలోని ఎన్కేపల్లిలో ఆదివారం ఈస్టర్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాటాడుతూ.. శిలువపై యేసు చేసిన త్యాగం ప్రేమ, క్షమకు నిలువెత్తు నిదర్శనమని పేర్కొన్నారు. మూడవ రోజు పునరుత్థానం విశ్వాసులకు విశ్వాస బలాన్ని అందిస్తుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ నీతి, శాంతి మార్గంలో నడవాలని సూచించారు. కార్యక్రమంలో ప్రత్యేక ప్రార్థనలు, స్తుతి గీతాలు, సీయోను కీర్తనలు నిర్వహించారు. విశ్వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొని నజరేయుడైన యేసు ప్రభువును స్తుతించారు. చిన్నారుల గీతాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ సందర్భంగా విశ్వాసులు పరస్పరం శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. అనంతరం ప్రేమ విందు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో సంఘ పెద్దలు ఏ. శేఖర్, శ్రీరామ్, కిష్టయ్య, పి. శేఖర్ రమణ, అశోక్, విట్టల్ తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల ట్రస్ట్ ద్వారా పేదింటి నిర్మాణానికి సిమెంట్ పంపిణీ



**తలకొండపల్లి ఏప్రిల్05 (ప్రజాజ్యోతి):** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల పరిధిలోని చుక్కాపూర్ గ్రామంలో ఉప్పల ట్రస్ట్ ద్వారా నిర్మిస్తున్న అసంపూర్తి ఇండ్ల నిర్మాణానికి నిరుపేద కుటుంబానికి చెందిన ఎర్వోలి యాదమ్మ,సుజాత,కాలూరి యాదమ్మ,దరువుల మంజుల కుటుంబాలకు మిషన్ భగీరథ రాష్ట్ర మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ తమ ట్రస్ట్ ద్వారా ఇండ్ల నిర్మాణంలో భాగంగా ఫినిషింగ్ కోసం ఆదివారం ఏఎంసీ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నాలాపూరం శ్రీనివాస్ రెడ్డి,చుక్కాపూర్ సర్పంచ్ మాకం విరేషలింగం అధ్వర్యంలో ఆదివారం సిమెంట్ పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా నిరుపేద కుటుంబ సభ్యులు ఉప్పల వేంకటేశ్‌కు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ లగ్నమోని లావణ్యశ్రీను,వార్డు సభ్యులు కాలూరి మల్లేష్,చుక్కాపూర్ రైతు గ్రామ కమిటీ అధ్యక్షుడు గుమ్మకొండ మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బీసీ,ఎస్సీ,ఎస్టీ,జేఏసీ తలకొండపల్లి మండల అధ్యక్షునిగా సౌడమోని చంద్రయ్య



**తలకొండపల్లి ఏప్రిల్05 (ప్రజాజ్యోతి):** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలంలో బీసీ,ఎస్సీ,ఎస్టీ,జేఏసీ కమిటీనీ ఆదివారం రంగారెడ్డి జిల్లా కమిటీ అధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. బీసీ,ఎస్సీ,ఎస్టీ,జేఏసీ తలకొండపల్లి మండల అధ్యక్షునిగా సౌడమోని చంద్రయ్యని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఉపాధ్యక్షులుతిరుమణి రాఘవేందర్ గౌడ్,బైరపాక భీమయ్య,సౌడమోని వెంకట య్య,ఆంజనేయులు,ప్రధాన కార్యదర్శులు గుళ్ల శేఖర్,శానమోని తిరుపతయ్య,కార్యదర్శులు,సిహెచ్ రాము,జీ.రవి తలకొండపల్లి మండల బీసీ ఎస్సీ,ఎస్టీ, జేఏసీ కమిటీని రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు రజినీకాంత్ యాదవ్ ఉపాధ్యక్షులు లాలయ్య ముదిరాజ్ జిల్లా కమిటీ,సభ్యులు, వంకేశ్వరం,రమేష్ ,మల్లేష్,వస్తువుల శేఖర్,జి,మహేష్,ఆధ్వర్యంలో కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా చంద్రయ్య మాట్లాడుతూ బీసీ,ఎస్సీ, ఎస్టీ,జేఏసీ మండల అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం వల్ల కమిటీ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. మండలంలోని బీసీ,ఎస్సీ,ఎస్టీ,జేఏసీ ఆధ్వర్యంలో అణగారిన కులాలకు రాజ్యాధికారం అందేలా రిజర్వేషన్ అమలయ్యే విధంగా కృషి చేస్తానని తెలిపారు. అణగారిన వర్గాల ప్రజలకు అన్యాయం చేస్తే న్యాయం జరిగే వరకూ పోరాడతామని నూతన మండల అధ్యక్షునిగా ఎన్నికైన సడమోని చంద్రయ్య తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హ్యూమన్ రైట్స్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు ఆయిల్ శ్రీశైలం గౌడ్,నాయకులు బాలస్వామి,షఫీ,రవి గౌడ్,రవి యాదవ్,యువకులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బాబూ జగ్జీవన్ రామ్ జీవితం స్ఫూర్తిదాయకం

**- కాంగ్రెస్ పార్టీ మండల కార్యదర్శి ఎర్రగోపాల్ యాదవ్**



**చేవెళ్ల ఏప్రిల్ 05(ప్రజా జ్యోతి):** స్వాతంత్ర్య సమరయోధుడు, మాజీ ఉప ప్రధానమంత్రి బాబూ జగ్జీవన్ రామ్ జీవితం స్ఫూర్తిదాయకమని, దేశానికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని కాంగ్రెస్ పార్టీ మండల కార్యదర్శి ఎర్ర గోపాల్ యాదవ్ కొనియాడారు. బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను చేవెళ్ల మున్సిపల్ పరిధిలో పామెన వార్డులో ఘనంగా నిర్వహించారు. బాబు జగ్జీవన్ రావ్ చిత్రమటానికి గ్రామస్తులతో కలిసి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. అత్యంత పేదరికంలో జన్మించిన బాబూజీ అకుంఠిత దీక్షతో అత్యున్నత స్థానానికి ఎదిగారని పేర్కొన్నారు. జాతీయోద్యమంలో పాల్గొన్న బాబూజీ రాజ్యాంగ పరి షత్ సభ్యుడిగా సేవలందించారని, స్వాతంత్ర్యానంతరం తొలి ప్రధానమంత్రి జవహ ర్లాల్ నెహ్రూ మంత్రివర్గంలో తొలి కార్మిక శాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించి కార్మిక సంక్షేమానికి పాటుపడ్డారన్నారు. కార్మిక పక్షపాతిగా గుర్తింపు పొందిన బాబూజీ రెండు దఫాలు కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రిగా సేవలు అందించారని తెలిపారు. దేశవ్యాప్తంగా కరవు తాండవిస్తున్నప్పుడు కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రిగా హరిత విప్లవం విజయవంతంలో కీలక పాత్ర పోషించారని, రైల్వే, జాతీయ రవాణా శాఖ మంత్రిగా బాబూజీ తనదైన ముద్ర వేశారని, అంటరానితనం, కుల వివక్ష నిర్మూలనకు బాబూజీ పోరాడారని, దళితుల అభ్యున్న తికి ఎంతగానో పాటుపడ్డారని పేర్కొన్నారు. బాబు జగ్జీవన్ రావు జీవితాన్ని ప్రజలు స్ఫూర్తిగా తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో విజయ్, యాదయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు

## నవ్వుల నవరత్నం బిత్తిరి సత్తి బర్త్‌డే సందడి

**- చేవెళ్లలో అభిమానుల మధ్య ఘన వేడుకలు**

**చేవెళ్ల ఏప్రిల్ 05 (ప్రజా జ్యోతి):** ప్రముఖ టెలివిజన్ వ్యాఖ్యాత, నటుడు 'తుపాకి రాముడు' హీరో బిత్తిరి సత్తి (కావలి రవికుమార్) జన్మదిన వేడుకలు చేవెళ్ల మండలంలో శనివారం ఘనంగా నిర్వహించారు. మండల పరిధిలోని ఓ వ్యవసాయ క్షేత్రంలో అభిమానులు, మిత్రుల సమక్షంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సామాజిక సేవకులు అత్తెల్లి జగన్నాథ్ రెడ్డి, మహమ్మద్ యాసిన్, బీఆర్ఎస్ మైనార్టీ సెల్ మండల నాయకుడు మహమ్మద్ జాహేద్ మాట్లాడుతూ... సాధారణ స్థితి నుంచి ఉన్నత స్థాయికి ఎదిగిన బిత్తిరి సత్తి యువతకు ఆదర్శమని అన్నారు. కృషి, పట్టుదలతో లక్ష్యాలను సాధించవచ్చని పేర్కొన్నారు. అనంతరం బిత్తిరి సత్తి మాట్లాడుతూ.. అభిమానులు, మిత్రులు చూపుతున్న ప్రేమాభిమానాలకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రేక్షకుల ఆదరణతోనే ఈ గుర్తింపు సాధ్యమైందని, భవిష్యత్తులో మరింత మంచి వినోదాన్ని అందించేందుకు కృషి చేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రసాద్, శ్రీనాథ్ రెడ్డి, శ్రీమాన్, హనుమంతు, శ్రీనికేత్, రాజు తదితరులు, అభిమానులు పాల్గొన్నారు.



## మానవాళి ఏసుప్రభు ఏసుప్రభుని నమ్మినవారు ధన్యులు

**డాక్టర్ చంద్రప్రియ అనిల్**

**బంట్వారంలో ఘనంగా ఈస్టర్ పండుగ వేడుకలు**

**బంట్వారం ఏప్రిల్ 5 (ప్రజా జ్యోతి):** బంట్వారం మండల కేంద్రంలోని ఆదివారం ఈస్టర్ పండుగ వేడుకలను పాస్టర్ రెవరెండ్ ఏసుదాస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డాక్టర్ చంద్రప్రియ అనిల్ హాజరయ్యారు, ఈస్టర్ పండుగను క్రైస్తవులు భక్తిశ్రద్ధలతో ప్రార్థనలు చేస్తూ దేవుని ఆరాధించారు, ఈ సందర్భంగా రెవరెండ్ పాస్టర్ ఏసుదాసు దేవుని మహిమను తన సందేశము ద్వారా బోధిస్తూ ఏసుక్రీస్తు ఎలా చనిపోయి మూడవ దినమున మృత్యుంజయుడుగా లేచినాడో క్రైస్తవులకు వివరించారు, అనంతరం డాక్టర్ చంద్రప్రియ అనిల్ మాట్లాడుతూ,,, దేవుని నమ్మినవారు ధన్యులు అని చెబుతున్నది బైబిల్ గ్రంథమని అన్నారు, మానవాళి మనందరి పాపాల కొరకు ఏసుక్రీస్తు సిలువలో మనందరి కోసం రక్తం కార్చాడని, ఆమె అన్నారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వెంకటేశం, ఆలంపల్లి శ్రీనివాస్, సంఘ పెద్దలు సంఘస్తులు యువకులు తదితరులు పాల్గొన్నారు.



# బాబూ జగ్జీవన్ రామ్ మార్గంలో నడుద్దాం

## - స్పీకర్ ప్రసాద్ కుమార్ పిలుపు









**వికారాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 5( ప్రజా జ్యోతి):**మహానేత బాబు జగ్జీవన్ రామ్ చూపిన సమానత్వం, సామాజిక న్యాయం మార్గంలో అందరూ నడవాలని శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పిలుపునిచ్చారు. వికారాబాద్‌లో జరిగిన బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి ఉత్సవాల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన, స్వాతంత్ర్య సమరంలోనూ, దేశ నిర్మాణంలోనూ బాబూజీ చేసిన సేవలను కొనియాడారు. జగ్జీవన్ రామ్ స్వాతంత్ర్య ఉద్యమంలో చురుకుగా పాల్గొని, అట్టడుగు వర్గాల అభ్యున్నతికి కృషి చేశారని, రాజ్యాంగ రూపకల్పనలో డా. అంబేద్కర్‌తో కలిసి పనిచేశారని తెలిపారు. 1971 యుద్ధం, హరిత విప్లవం వంటి కీలక సందర్భాల్లో ఆయన పాత్ర విశేషమని పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం అన్ని వర్గాలకు సమాన అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందిస్తున్నదని స్పీకర్ చెప్పారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, సబ్సిడీ గ్యాస్, ఉచిత విద్యుత్ వంటి పథకాలు అందరికీ చేరుతున్నాయని వివరించారు. కలెక్టర్ దీపక్ తివారి, ఎస్పీ స్నేహ మెహ్రా బాబూజీ సేవలను స్మరించి, సమాజ అభివృద్ధికి విద్య, సమానత్వం ముఖ్యమని తెలిపారు. ముందుగా బిజేఆర్ చౌరస్తాలోని జగ్జీవన్ రామ్ విగ్రహానికి స్పీకర్ ప్రసాద్ కుమార్, జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ, ఎస్పీ స్నేహ మెహ్రా, ఎమ్మెల్యే యాదయ్య, ప్రజా ప్రతినిధులు, అధికారులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. జయంతి ఉత్సవాల్లో జిల్లా అదనపు కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్,



మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం అనన్య , వైస్ ఛైర్మన్ సుధాకర్ రెడ్డి, డిసిసిబి డైరెక్టర్ కిషన్ నాయక్, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్, ఎస్సీడి డబ్ల్యూఓ జైపాల్ రెడ్డి, ఉత్సవ కమిటీ అధ్యక్ష, కార్యదర్శి రామచంద్రయ్య, పుష్పా రాణి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# జిల్లాలో రోడ్డు ప్రమాదాలు భారీగా తగ్గింపు

## - ఎస్పీ స్నేహ మెహ్రా

**వికారాబాద్ ప్రతినిధి,ఏప్రిల్ 05(ప్రజా జ్యోతి):** వికారాబాద్ జిల్లాలో రోడ్డు ప్రమాదాలు గణనీయంగా తగ్గుముఖం పట్టాయని ఎస్పీ స్నేహ మెహ్రా తెలిపారు. పోలీసుల సమర్థ చర్యలు, సాంకేతిక వినియోగం, ప్రజల్లో పెరిగిన అవగాహన దీనికి ప్రధాన కారణమని ఆమె చెప్పారు. గత నాలుగు నెలల గణాంకాల ప్రకారం డిసెంబర్ 2025లో 37 ప్రమాదాలు, 25 మరణాలు నమోదవగా, మార్చి 2026 నాటికి ప్రమాదాలు 17కు, మరణాలు 7కు తగ్గాయి. అంటే ప్రమాదాలు 50శాతం కంటే ఎక్కువగా తగ్గడం, మరణాలు దాదాపు 70శాతం వరకు తగ్గడం విశేషం. అరైవ్ అలైవ్ కార్యక్రమం ద్వారా హెల్మెట్ వినియోగంపై అవగాహన, ఉచిత హెల్మెట్లు, కంటి పరీక్షలు నిర్వహించడం వంటి చర్యలు చేపట్టారు. అలాగే బ్లాక్ స్పాట్స్ గుర్తింపు, ట్రాఫిక్ సిగ్నల్స్, రంబుల్ స్ట్రిప్స్, బొల్లార్డ్స్ ఏర్పాటు ద్వారా ఇంజినీరింగ్ మార్పులు చేశారు. డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు, ఓవర్ స్పీడ్ నియంత్రణ, ట్రాఫిక్ ఉల్లంఘనలపై కఠిన చర్యలు తీసుకోవడం



వల్ల డ్రైవర్లలో బాధ్యత పెరిగింది. పాఠశాలలు, గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు కూడా నిర్వహించారు. ప్రజల సహకారంతో వికారాబాద్‌ను "ప్రమాద రహిత జిల్లా"గా మార్చాలని ఎస్పీ స్నేహ మెహ్రా పిలుపునిచ్చారు.

# అక్రమాలపై ఉక్కుపాదం -- రేషన్ బియ్యం సీజ్, పేకాట గ్యాంగ్ అరెస్ట్

**వికారాబాద్ ప్రతినిధి,ఏప్రిల్ 05(ప్రజా జ్యోతి):** జిల్లాలో అక్రమ కార్యకలాపాలపై పోలీసులు కఠిన చర్యలు చేపట్టారు. జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా ఆధ్వర్యంలో టాస్క్ ఫోర్స్ బృందాలు నిర్వహించిన దాడుల్లో భారీగా రేషన్ బియ్యం స్వాధీనం చేసుకోవడంతో పాటు పేకాట ఆడుతున్న ఆరుగురిని అరెస్ట్ చేశారు. కుల్కచర్లలో పీడీఎస్ బియ్యాన్ని అక్రమంగా నిల్వ ఉంచిన ఇద్దరి వద్ద నుంచి మొత్తం 34. 5 క్వింటాళ్ల బియ్యాన్ని పోలీసులు సీజ్ చేసి కేసులు నమోదు చేశారు. మరోవైపు తాండూరులో పాఠశాల ప్రాంగణంలో పేకాట ఆడుతున్న ఆరుగురిని అదుపులోకి తీసుకుని, వారి వద్ద నుంచి నగదు స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ హెచ్చరిస్తూ, "పేదలకు చెందిన రేషన్ బియ్యాన్ని దారి మళ్లించినా, పేకాట వంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడినా కఠిన చర్యలు తప్పవు" అని స్పష్టం చేశారు. ప్రజలు ఇలాంటి అక్రమాలపై సమాచారం ఇవ్వాలని కోరారు.



# అసంపూర్తిగా ఉన్న ఇండ్ల నిర్మాణన్నికి సిమెంట్ పంపిణి



**తలకొండపల్లి ఏప్రిల్05 (ప్రజాజ్యోతి):** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల పరిధిలోని చీపునుంతల గ్రామానికి చెందిన మలే రవీందర్ రెడ్డి సహకారంతో గ్రామంలో కొట్ర పోచమ్మ,బత్తుల లక్ష్మిదేవి మొదలగు ఇండ్లకు కావాల్సిన సిమెంట్‌ను గ్రామ సర్పంచ్ గుజ్జుల లక్ష్మమ్మ,కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు రామచంద్రారెడ్డి చేతుల మీదుగా ఆదివారం అందజేయడం జరిగింది. సర్పంచ్ లక్ష్మమ్మ మాట్లాడుతూ....కాంగ్రెస్ పార్టీ ప్రతీ పేద కుటుంబానికి అండగా ఉంటుందని,ఇలాంటి అవకాశన్ని సద్వినియోగం చేసుకోవాలని గ్రామస్తులను కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు వెంకట్రాజీ రెడ్డి, మాజీ సర్పంచ్ బండి రఘుపతి,వార్డు సభ్యులు అంజమ్మ, శారదా,ఎస్సీ సెల్ అధ్యక్షులు గోస్కె శ్రీశైలం,నాయకులు పెంటయ్య,శ్యామ్లాల్,బత్తుల శ్రీశైలం రామ చంద్రయ్య, శంకర్జీ,రామస్వామి,లక్ష్మయ్య వెంకటయ్య,రాములు తదితరులు పాల్గొన్నారు.

# వికారాబాద్‌లో ఘనంగా డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

## - పాల్గొన్న డాక్టర్ మెతుకు ఆనంద్



**వికారాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 05(ప్రజా జ్యోతి):** అణగారిన వర్గాల అభ్యున్నతికి జీవితాంతం కృషి చేసిన మహానేత, స్వాతంత్ర్య సమరయోధుడు, మాజీ ఉప ప్రధాన మంత్రి డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతిని వికారాబాద్ పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలంపల్లి నుంచి బిజేఅర్ చౌరస్తా వరకు భారీ ర్యాలీ చేపట్టారు. ర్యాలీలో వికారాబాద్ జిల్లా బిఅర్ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ పాల్గొన్నారు. అనంతరం బిజెఆర్ చౌరస్తాలో ఉన్న డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ మెతుకు ఆనంద్ మాట్లాడుతూ, దేశ స్వాతంత్ర్య సమరంలో కీలక పాత్ర పోషించిన జగ్జీవన్ రామ్ తన పరిపాలనా దక్షతతో దేశ అభివృద్ధికి విశేష సేవలు అందించారని గుర్తుచేశారు. ఆయన జీవితం సమాజానికి మార్గదర్శకమని, ప్రత్యేకించి అణగారిన వర్గాల పురోగతికి ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు

# ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు



**దోమ ఏప్రిల్ 05 ( ప్రజా జ్యోతి ) :** భారతదేశ మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకను మండల పరిధిలోని మోత్కూర్ గ్రామంలో గ్రామ సర్పంచ్ కొత్తపేట ఆనంద్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయనకు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వికారాబాద్ జిల్లా బిసి ఉద్యోగ సంఘాల అధ్యక్షులు కె రామకృష్ణ ధనేశ్వర్ మాట్లాడుతూ.. బాబు జగ్జీవన్ రామ్ సామాజిక న్యాయం సమానత్వం మరియు బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఎంతో కృషి చేసిన మహనీయుడు మన భారతదేశ మాజీ ఉప ప్రధాని అని తెలియజేశారు. అదేవిధంగా నేటి చదువుకున్న యువత ఆయన యొక్క ఆదర్శాలను స్ఫూర్తిగా తీసుకొని సామాజిక అభివృద్ధికి కృషి చెయ్యాలన్నారు. ఈ కార్యక్రమం లో మోత్కూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు,అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.